RBI/2016-17/112
DCM (Plg) No.1226/10.27.00/2016-17 నవంబర్ 08, 2016

ద ఛైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్/చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
ప్రభుత్వ రంగ బ్యాంకులు/ప్రైవేట్ రంగ బ్యాంకులు/ విదేశీ బ్యాంకులు/
ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు/పట్టణ సహకార బ్యాంకులు/ రాష్ట్ర సహకార బ్యాంకులు

డియర్ సర్,

**ప్రస్తుత రూ.500 మరియు రూ.1000 బ్యాంకు నోట్ల చట్టబద్ధ చలామణి రద్దు**

భారత ప్రభుత్వం నవంబర్ 08, 2016న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ సెం.2652కు సంబంధించి, భారతీయ రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన ప్రస్తుత సిరీస్ లోని రూ.500 మరియు రూ.1000 విలువ కలిగిన బ్యాంకు నోట్లు (ఇకపై వాటిని స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లు అని పేర్కొనడం జరుగుతుంది) నోటిఫికేషన్ లో ప్రకటించిన మేరకు నవంబర్ 09, 2016 నుంచి చట్టబద్ధంగా చెల్లుబాటయ్యే లక్షణాన్ని కోల్పోతాయి. మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ అని పిలిచే విభిన్నమైన పరిమాణం, డిజైన్ కలిగి, మన దేశ సాంస్కృతిక వారసత్వాన్ని, సాంకేతిక ప్రగతిని ఎత్తి చూపే కొత్త సిరీస్ బ్యాంకు నోట్లు జారీ చేయబడతాయి. ప్రజలు మరియు ఇతర సంస్థలు డిసెంబర్ 30, 2016 వరకు (ఆ రోజుతో కలిపి) స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను ఇతర విలువ కలిగిన నోట్లతో మార్చుకోవడానికి లేదా తమ అకౌంట్లలో ఆ స్పెసిఫైడ్ బ్యాంకునోట్లను జమ చేయడానికి బ్యాంకు శాఖలు ప్రాథమిక సంస్థలుగా వ్యవహరిస్తాయి. అందువల్ల బ్యాంకులు ఈ అంశానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి.
ప్రజలు మరియు ఇతర సంస్థలు ప్రస్తుతం తమ వద్ద అందుబాటులో ఉన్న రూ.500. రూ.1000 నోట్లను మార్చుకోవడానికి బ్యాంకులు ఈ క్రింది ఏర్పాట్లను చేయడం జరిగింది.

2. నవంబర్ 09, 2016న తీసుకోవాల్సిన చర్యలు:

(i) నవంబర్ 09, 2016 (బుధవారం) అన్ని బ్యాంకులూ ఎలాంటి వ్యాపార లావాదేవీలూ నిర్వహించవు. అయితే బ్యాంకుల శాఖలు ఆ రోజున సర్క్యులర్ ప్రకారం ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటాయి.

(ii) ఏటీఎంలు, క్యాష్ డిపాజిట్ మెషీన్లు, క్యాష్ రీసైక్లర్లు, కాయిన్ వెండింగ్ మెషీన్లు లేదా ఇతర నగదు పంపిణీ చేసే/స్వీకరించే మెషీన్లు, బ్యాంకుకు అనుబంధంగా ఉన్న CIT కంపెనీలు, మరియు బిజినెస్ కరస్పాండెంట్ల వద్ద ఉన్న స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను వెంటనే వెనక్కి తీసుకోవాల్సి ఉంటుంది. స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను వైట్ లేబుల్ ఏటీఎంల నుంచి ఉపసంహరించుకునే బాధ్యతను వాటిని స్పాన్సర్ చేస్తున్న బ్యాంకుల మీద ఉంటుంది.

(iii) బ్యాంకులు నవంబర్ 09, 2016 నుంచి తమ శాఖలు, బిజినెస్ కరస్పాండెంట్స్ ద్వారా స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను జారీ చేయడాన్ని నిలిపివేయాలి.

(iv) అన్ని ఏటీఎంలు, క్యాష్ డిపాజిట్ మెషీన్లు, క్యాష్ రీసైక్లర్లు లేదా నగదును పంపిణీ చేసే/స్వీకరించే మెషీన్లను నవంబర్ 09, 10 తేదీలలో మూసి ఉంచుతారు.

(v) నవంబర్ 11, 2016న ఆ మెషీన్లను తిరిగి రీయాక్టివేట్ చేసే లోపుగా అవి రూ.100 మరియు రూ.50 విలువ కలిగిన నోట్లను పంపిణీ చేసే విధంగా వాటిని కాన్ఫిగర్ చేస్తారు. అయితే బ్యాంకులు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ నోట్లను తమ కౌంటర్ల ద్వారా నవంబర్ 09, 2016 నుంచి జారీ చేసినా, వాటిని ఏటీఎంలు, ఇతర నగదు పంపిణీ మెషీన్ల ద్వారా జారీ చేసే విషయంలో మాత్రం భారత రిజర్వ్ బ్యాంక్ యొక్క ప్రత్యేక ఆదేశాల కోసం వేచి చూడాలి.

(vi) బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949లో పేర్కొన్న ప్రతి బ్యాంకింగ్ కంపెనీ మరియు ట్రెజరీ నవంబర్ 08, 2016 వ్యాపార లావాదేవీలు ముగిసే సమయం నాటికి తమ వద్ద ఉన్న స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల వివరాలను నవంబర్ 10, 2016 13:00 గంటలలోపు తమ బ్యాంకు హెడ్ ఆఫీస్ ఏ జ్యూరిస్ డిక్షన్ కిందకు వస్తుందో, సంబంధిత భారత రిజర్వ్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయానికి Annex-1లో పేర్కొన్న ఫార్మాట్ లో పూర్తి చేసి దానిని ఫార్వార్డ్ చేయాల్సి ఉంటుంది. దానిలో ఏటీఎంలు, క్యాష్ డిపాజిట్ మెషీన్లు, క్యాష్ రీసైక్లర్లు, కాయిన్ వెండింగ్

మెషీన్లు, CIT కంపెనీలు, బిజినెస్ కరస్పాండెంట్లు మొదలైన వారి నుంచి వెనక్కి తీసుకున్న స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల వివరాలు ఉండాలి.

(vii) బ్యాంకు శాఖలు ఈ స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను వెంటనే సంబంధిత కరెన్సీ ఛెస్ట్/RBIలోని తమ అకౌంట్‌లో జమ అయ్యేలా ఏర్పాటు చేసి, ఆ సొమ్ము తమ అకౌంట్‌లో క్రెడిట్ అయ్యేలా చూసుకోవాలి.

(viii) శాఖలు తమ నగదు అవసరాలు అంచనా వేసి, సంబంధిత కరెన్సీ ఛెస్ట్/RBI నుంచి దానికి సమానమైన విలువ కలిగిన చెల్లుబాటయ్యే నోట్లను తీసుకోవాలి.

(ix) క్యాష్ డిపాజిట్ మెషీన్లు/క్యాష్ రీసైక్లర్లు స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను డిసెంబర్ 30, 2016 వరకు స్వీకరించాలి.

(x) స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల చలామణి రద్దుకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన సమాచారాన్ని (Annex-2 కు అనుగుణంగా) మరియు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ బ్యాంకు నోట్ల (Annex-3) లోని ముఖ్య లక్షణాలను తగిన సంఖ్యలో ముద్రించి/కాపీ చేసి వాటిని ప్రజలకు పంపిణీ చేయడం/బ్యాంకు పరిసరాల్లో/ఏఎటీఎం కియోస్కుల వద్ద ప్రదర్శించడం చేయాలి.

(xi) బ్యాంకులు ఎక్స్ ఛేంజ్ కౌంటర్లను నిర్వహించేందుకు తగిన సిబ్బందిని గుర్తించి, ఈ పథకం గురించి వారికి, అనుసరించాల్సిన పద్ధతుల గురించి సంక్షిప్తంగా వివరించాలి. ఎక్స్ ఛేంజ్ కౌంటర్లను నిర్వహించే సిబ్బందికి Annex-4లో ఉన్న తరచుగా అడిగే ప్రశ్నల (FAQ) కాపీని అందజేయాలి.

(xii) పని భారాన్ని తట్టుకునేందుకు, నకిలీ నోట్లను గుర్తించేందుకు బ్యాంకులు తగిన సంఖ్యలో నోట్ కౌంటింగ్ మెషీన్లు, UV ల్యాంపులు, నోట్ సార్టింగ్ మెషీన్లు మొదలైన వాటిని కౌంటర్ల వద్ద ఏర్పాటు చేయాలి. మేము గతంలో అక్టోబర్ 27, 2016న జారీ చేసిన సర్క్యులర్ నెం. DCM (FNVD) No.1134/16.01.05/2016-17లో సూచించినట్లుగా, బ్యాంకింగ్ హాల్, బహిరంగ ప్రదేశాలు మరియు కౌంటర్లు సీసీటీవీల నిఘాలో ఉండాలి. వాటి రికార్డింగ్‌లను భద్రపరచాలి.

**3. నవంబర్ 10, 2016న తీసుకోవాల్సిన చర్యలు**

a. బ్యాంకు శాఖలు నవంబర్ 10, 2016న తమ సాధారణ లావాదేవీలను నిర్వహిస్తాయి.

b. బ్యాంకులు స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల మార్పిడికి/డిపాజిట్లకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి. ప్రజల నుంచి వచ్చే డిమాండ్ ను తట్టుకోవడానికి అవసరమైతే అదనపు కౌంటర్లను ఏర్పాటు చేసి, పని గంటలను పెంచాలి. ఇందుకోసం వీలైనంత మంది ఎక్కువ సిబ్బందిని కేటాయించాలి. వీలైతే అదనపు పని భారాన్ని తట్టుకోవడానికి బ్యాంకులు రిటైరైన బ్యాంకు సిబ్బందిని కొన్ని రోజుల పాటు తాత్కాలికంగా నియమించుకునే అవకాశాలను పరిశీలించాలి.

**c. మార్పిడి సదుపాయం**

పేరా1లోని సబ్ పేరా (1)లో పేర్కొన్నట్లుగా బ్యాంకింగ్ కంపెనీ లేదా ప్రభుత్వ ఖజానా కాకుండా ఏ వ్యక్తి వద్ద అయినా ఉన్న స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను రిజర్వ్ బ్యాంకు యొక్క ఏ కార్యాలయంలోనైనా లేదా ఏ ప్రభుత్వ రంగ బ్యాంకు, ప్రైవేట్ రంగ బ్యాంకు, విదేశీ బ్యాంకు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు, పట్టణ సహకార బ్యాంకులు/ రాష్ట్ర సహకార బ్యాంకులకు చెందిన శాఖలలో నైనా డిసెంబర్ 30, 2016 (ఆ తేదీతో కలిపి) వరకు, ఈ క్రింది పరిమితులకు లోబడి, మార్చుకోవచ్చు:

(i) మొత్తం రూ.4000 వరకు లేదా అంతకన్నా తక్కువ విలువ కలిగిన స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను గుర్తింపు ధృవపత్రం మరియు రిజర్వ్ బ్యాంకు సూచించిన నిర్ణీత ఫార్మాట్ లోని విజ్ఞాపన పత్రాన్ని సమర్పించి చట్టబద్ధమైన చలామణి కలిగిన ఇతర బ్యాంకు నోట్లతో మార్పిడి చేసుకోవచ్చు. రూ.4000 వరకు స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను మార్చుకోవచ్చన్న ఆదేశాలను ఈ నోటిఫికేషన్ వెలువడిన 15 రోజుల అనంతరం సమీక్షించి, ఆ తర్వాత తగిన ఆదేశాలను జారీ చేయడం జరుగుతుంది.

(ii) నోట్లను మార్చుకునే వ్యక్తికి ఆ బ్యాంకులో అకౌంట్ ఉంటే, అలాంటి వ్యక్తులు బ్యాంకులో జమ చేసే స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల విలువ లేదా పరిమాణం విషయంలో ఎలాంటి ఆంక్షలూ ఉండవు. అయితే ఎక్కడైతే నో యువర్ కస్టమర్ (KYC) నిబంధనలు పాటించడం జరగలేదో, అక్కడ అత్యధికంగా రూ.50,000 విలువ కలిగిన స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను మాత్రమే జమ చేయగలిగే అవకాశం ఉంటుంది.

(iii) ఎవరైనా వ్యక్తులు ప్రామాణిత బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం మరియు తగిన గుర్తింపు ధృవపత్రం సమర్పించిన మీదట స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను తమకు అకౌంట్ ఉన్న ఏ బ్యాంకులోనైనా జమ చేసినప్పుడు వాటితో సమానమైన విలువ కలిగిన నగదును వారి అకౌంట్‌లోకి జమ చేయడం జరుగుతుంది.

(iv) ఎవరైనా వ్యక్తులు Annex-5 లోని బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం మరియు తగిన గుర్తింపు ధృవపత్రం సమర్పించిన మీదట స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను తమకు అకౌంట్ ఉన్న ఏ బ్యాంకులోనైనా జమ చేసి, బ్యాంకుకు నిర్దిష్ట థర్డ్ పార్టీ ఆథరైజేషన్ ను అందజేస్తే, వాటితో సమానమైన విలువ కలిగిన నగదును ఆ థర్డ్ పార్టీ అకౌంట్‌లోకి జమ చేయడం జరుగుతుంది.

(v) నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నవంబర్ 24, 2016 బ్యాంకు లావాదేవీల సమయం ముగిసేవరకు కౌంటర్ ద్వారా నగదు విత్ డ్రాను రోజుకు రూ.10,000కు, మొత్తం వారంలో రూ, 20,000కు మించకుండా, పరిమితం చేయడం జరిగింది. ఆ తర్వాత ఈ పరిమితిని సమీక్షించండం జరుగుతుంది.

(vi) ఒక వ్యక్తి యొక్క అకౌంట్ నుంచి చెక్కులు, డిమాండ్ డ్రాఫ్టులు, క్రెడిట్ లేదా డెబిట్ కార్డులు, మొబైల్ వాలెట్, ఎలెక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ ఫర్ లాంటి ఇతర పద్ధతుల వినియోగంపై మాత్రం ఎలాంటి ఆంక్షలూ ఉండవు.

(vii) ఆటోమాటిక్ టెల్లర్ మెషీన్స్ (ఇకపై వాటిని ఏటీఎంలని వ్యవహరించడం జరుగుతుంది) నుంచి నగదు ఉపసంహరణను నవంబర్ 18, 2016 వరకు కార్డుకు, రోజుకు రూ.2000గా పరిమితి విధించడం జరిగింది. ఆ పరిమితిని నవంబర్ 19, 2016 నుండి కార్డుకు రోజుకు రూ.4000కు పెంచడం జరుగుతుంది.

(viii) ఎవరైనా వ్యక్తులు డిసెంబర్ 30, 2016లోగా స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయలేకపోయినట్లయితే, వారికి నిర్దిష్ట రిజర్వ్ బ్యాంక్ కార్యాలయాల వద్ద లేదా RBI ప్రకటించే ఏ ఇతర కార్యాలయం వద్దనైనా జమ చేసే అవకాశం కల్పించబడుతుంది.

(ix) బ్యాంకు శాఖల విషయంలో బిజినెస్ కరస్పాండెంట్లు (BCలు) కూడా సరైన గుర్తింపు ధృవపత్రం మరియు విజ్ఞాపన పత్రం సమర్పించిన పిమ్మట, ప్రతి ఒక్కరూ రూ.4000 వరకు స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను మార్చుకునే అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం బ్యాంకులు తమ విచక్షణాధికారం మేరకు BCలు తమ వద్ద నగదును ఉంచుకునే అవకాశాన్ని కనీసం డిసెంబర్ 30, 2016 వరకు పొడిగించాలి.

(x) స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను జన్ ధన్ యోజన అకౌంట్లలో జమ చేసే విషయంలో. అవసరమైన మార్పులతో. సాధారణ పరిమితులు వర్తిస్తాయి.

**4. నివేదికా వ్యవస్థ**

రూ.500, రూ.1000 విలువ కలిగిన స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను మార్చుకునే ప్రతి బ్యాంకు శాఖ నవంబర్ 10, 2016 నుంచి ఈ పథకం ముగిసే డిసెంబర్ 30, 2016

(లేదా RBI ఆ తర్వాత ప్రకటించే ఇతర ఏ గడువు లోపు అయినా) వరకు ఈ మెయిల్ లేదా ఫ్యాక్స్ ద్వారా ప్రతి రోజు తమ వ్యాపార లావాదేవీలు ముగిసిన పిమ్మట తమ కంట్రోల్ ఆఫీస్ కు Annex-6లో సూచించినట్లుగా అవి మార్పిడి చేసుకున్న స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలి. సంబంధిత కంట్రోల్ ఆఫీసర్లు Annex-6A ప్రకారం వాటిని క్రోడీకరించి, RBI సెంట్రల్ ఆఫీసు కరెన్సీ నిర్వహణా విభాగానికి రోజువారీగా ఈమెయిల్ ద్వారా నివేదిస్తారు.

5. పైన పేర్కొన్న పథకం, దానిలో పేర్కొన్న నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరుతూ బ్యాంకులు తమ శాఖలకు సవివరమైన సూచనలను జారీ చేయవచ్చు. శాఖస్థాయిలోని సిబ్బంది, మరీ ముఖ్యంగా టెల్లర్లకు దీనిపై బాగా అవగాహన కల్పించాలి. ఇందుకోసం మా వెబ్ సైట్ (www.rbi.org.in) మరియు భారత ప్రభుత్వ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఉపయోగించుకోవచ్చు. సిబ్బంది తరచుగా అడిగే ప్రశ్నల (FAQ)పై కూడా అవగాహన పెంచుకోవాలి (Annex-4 లో సూచించినట్లుగా)

6. బ్యాంకులు సమాచార వివరాల (Annex-2, Annex-3 మరియు Annex-4 లో అందుబాటులో ఉన్న) కాపీలను ప్రజలకు విస్తృతంగా పంపిణీ చేయాలి.

7. బ్యాంకులు పై పథకంపై BCలు, ఏటీఎం స్విచ్ ఆపరేటర్లు, CIT కంపెనీలకు వాటికి సంబంధించిన అంశాలపై సూచనలు చేయాలి.

8. ఈ పథకం అమలును బ్యాంకులు రోజువారీ పద్ధతిన నోడల్ అధికారిగా వ్యవహరించే జనరల్ మేనేజర్ స్థాయికి తక్కువ కాని అధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేసే మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షించాలి. ఆ నోడల్ అధికారి కాంటాక్ట్ వివరాలను సంబంధిత RBI ప్రాంతీయ కార్యాలయానికి (RBI సెంట్రల్ ఆఫీస్, ముంబైకు ఒక కాపీ పంపుతూ) కింద సూచించినట్లుగా ఈ మెయిల్ ద్వారా పంపాలి.

9. RBI తన సెంట్రల్ ఆఫీస్ లో ఈ పథకాన్ని పర్యవేక్షించడానికి మరియు బ్యాంకులకు, ప్రజలకు సూచనలు అందించడానికి ఒక కంట్రోల్ రూంను ఏర్పాటు

చేసింది. ఆ కంట్రోల్ రూం యొక్క ఈ మెయిల్ ఐడీ మరియు ఫోన్ నెంబర్లను ఈ క్రింద ఇవ్వడం జరిగింది.

Email.

టెలిఫోన్ నెం: 022 22602804 / 022 22602944

10. దయచేసి అందుకున్నట్లుగా తెలుపగలరు.

మీ విశ్వసనీయులు

(P. విజయ్ కుమార్)

చీఫ్ జనరల్ మేనేజర్

Encl: పైన పేర్కొన్నవి

**Annex-1**

**బ్యాంకు శాఖలు నవంబర్ 09, 2016, 13:00 గంటలలోపు లోపు తమ కంట్రోల్ ఆఫీస్ కు సమర్పించాల్సిన స్టేట్ మెంట్**

నవంబర్ 08, 2016 అర్ధరాత్రి నాటికి బ్యాంకుల వద్ద, వాటి నియంత్రణలో ఉన్న ఏటీఎంలు, క్యాష్ డిపాజిట్ మెషీన్లు, క్యాష్ రీసైక్లర్లు, నగదు పంపిణీ మెషీన్లు, కాయిన్ వెండింగ్ మెషీన్లతో పాటు ఇతర నగదు పంపిణీ చేసే/స్వీకరించే మెషీన్ల నుంచి ఉపసంహరించిన రూ. 500, రూ.1000 విలువ కలిగిన నోట్ల వివరాలు

బ్యాంకు పేరు : ................................

శాఖ పేరు : ....................................          IFSC కోడ్ : .............................

| నోట్ల విలువ | నోట్ల సంఖ్య | మొత్తం విలువ |
|---|---|---|
| రూ.500 | | |
| రూ.1000 | | |
| మొత్తం | | |

బ్రాంచ్ ఇన్ చార్జ్ పేరు, హోదా : ............................

బ్రాంచ్ ఇన్ చార్జ్ సంతకం : ................................

స్థలం ..........................

తేదీ .........................

Annex-2

**ప్రస్తుత సిరీస్ లోని రూ.500 మరియు రూ.1000 బ్యాంకు నోట్ల చట్టబద్ధ చలామణి లక్షణం రద్దు - ఈ పథకంలోని ముఖ్యాంశాలు**

1.భారత ప్రభుత్వం నవంబర్ 08, 2016న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ 2652 ప్రకారం, భారత రిజర్వ్ బ్యాంక్ నవంబర్ 08, 2016 వరకు జారీ చేసిన ప్రస్తుతం అందుబాటులో ఉన్న రూ.500, రూ.1000 విలువ కలిగిన సిరీస్ లోని బ్యాంకు నోట్లు, ఇకపై వాటిని స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లు (SBNలు)గా పేర్కొనడం జరుగుతుంది, నవంబర్ 09, 2016 నుంచి ఎక్కడైనా చెల్లింపుల నిమిత్తం లేదా అకౌంట్ నిమిత్తం వాటి చట్టబద్ధ చలామణిని కోల్పోతాయి.

2. బ్యాంకులు, ప్రభుత్వ ఖజానా తప్ప వ్యక్తుల వద్ద ఉన్న SBNలను భారత రిజర్వ్ బ్యాంక్ యొక్క 19 ఇష్యూ కార్యాలయాల వద్ద లేదా ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, విదేశీ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, పట్టణ సహకార బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకుల శాఖల వద్ద సమర్పించి వాటిని డిసెంబర్ 30, 2016 లోపు (ఆ తేదీ కలుపుకొని), ఈ క్రింది నిబంధనలకు లోబడి, మార్చుకోవచ్చు.

(a) ఒక వ్యక్తి వద్ద మొత్తం విలువ రూ.4000 వరకు ఉన్న SBNలను అతను/ఆమె వాటిని ఏ బ్యాంకు శాఖలోనైనా లేదా భారత రిజర్వ్ బ్యాంక్ యొక్క ఇష్యూ కార్యాల యాల వద్దనైనా మార్చుకోవచ్చు. అయితే ఇందుకోసం వారు SBNలతో పాటు ఒక గుర్తింపు ధృవపత్రాన్ని (Annex-5 లో సూచించిన విధంగా) మరియు Annex-5 లో సూచించిన విధంగా ఒక విజ్ఞాపనా పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది.

(b) SBNల మొత్తం విలువ రూ.4000 దాటినట్లయితే, వాటికి సమానమైన విలువను నోట్లను సమర్పించిన బ్యాంకులో ఆ వ్యక్తికి ఉన్న ఖాతాలో జమ చేయడం జ రుగుతుంది. బ్యాంకు శాఖలు లేదా రిజర్వ్ బ్యాంక్ ఇష్యూ కార్యాలయాల వద్ద SBNల

మార్పిడిపై ఉన్న రూ.4000 పరిమితిని 15 రోజుల తర్వాత సమీక్షించడం జరుగుతుంది.

(c) SBNలను సమర్పించే వ్యక్తి వాటిని తన ఖాతాను నిర్వహించే బ్యాంకు శాఖలోని తన అకౌంట్‌లోనే డిపాజిట్ చేయదలచినట్లయితే SBNల విలువ లేదా వాటి సంఖ్యపై ఎలాంటి పరిమితీ ఉండదు.

(d) ఎవరైనా వ్యక్తులు ప్రామాణిత బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం మరియు తగిన గుర్తింపు ధృవపత్రం సమర్పించిన మీదట స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను తమకు అకౌంట్ ఉన్న ఏ బ్యాంకులోనైనా జమ చేసినప్పుడు వాటితో సమానమైన విలువ కలిగిన నగదును వారి అకౌంట్‌లోకి జమ చేయడం జరుగుతుంది.

(e) ఎవరైనా వ్యక్తులు ప్రామాణిత బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం మరియు తగిన గుర్తింపు ధృవపత్రం సమర్పించిన మీదట స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను తమకు అకౌంట్ ఉన్న ఏ బ్యాంకులోనైనా జమ చేసి, బ్యాంకుకు థర్డ్ పార్టీ నిర్దిష్ట అథరైజేషన్ ను అందజేసినప్పుడు, వాటితో సమానమైన విలువ కలిగిన నగదును ఆ థర్డ్ పార్టీ అకౌంట్‌లోకి జమ చేయడం జరుగుతుంది.

(f) నో యువర్ కస్టమర్ (KYC) నిబంధనలు పాటించని అకౌంట్ల విషయంలో అత్యధికంగా రూ.50,000 విలువ కలిగిన SBNలను మాత్రమే డిపాజిట్ చేయవచ్చు.

(g) మొదటి రెండు వారాలలో ఒక బ్యాంకు అకౌంట్ నుంచి కౌంటర్ ద్వారా రూ.10,000, వారం మొత్తంలో రూ.20,000 పరిమితితో, మాత్రమే విత్ డ్రా చేసుకొనేలా పరిమితి విధించడమైనది.

(h) ఒక వ్యక్తి యొక్క అకౌంట్ నుంచి చెక్కులు, డిమాండ్ డ్రాఫ్టులు, క్రెడిట్ లేదా డెబిట్ కార్డులు, మొబైల్ వాలెట్, ఎలెక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ ఫర్ లాంటి ఇతర పద్ధతుల వినియోగంపై మాత్రం ఎలాంటి ఆంక్షలూ ఉండవు.

(i) ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరణను నవంబర్ 18, 2016 వరకు కార్డుకు, రోజుకు రూ.2000గా పరిమితి విధించడం జరిగింది. ఆ పరిమితిని నవంబర్ 19, 2016 నుండి కార్డుకు రోజుకు రూ.4000కు పెంచడం జరుగుతుంది. RBI నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకు ఏటీఎంలు కేవలం రూ.100 మరియు రూ.50 నోట్లను మాత్రమే పంపిణీ చేస్తాయి.

(j) ఎవరైనా వ్యక్తులు డిసెంబర్ 30, 2016లోగా SBNలను తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయలేకపోయినట్లయితే, వారు వాటిని నిర్దిష్ట రిజర్వ్ బ్యాంక్ కార్యాలయాల వద్ద లేదా RBI ప్రకటించే ఏ ఇతర కార్యాలయం వద్దనైనా జమ చేసే అవకాశం కల్పించబడుతుంది.

Annex-3

**మహాత్మా గాంధీ (కొత్త సిరీస్) బ్యాంకు నోట్ల లక్షణాలు -**

**రూ.2000 బ్యాంకు నోటు ముఖ్య లక్షణాలు :**



**కొత్త రూ.500 నోటు ముఖ్య లక్షణాలు :**



Annex-4

**అప్ డేట్ చేసిన తరచుగా అడిగే ప్రశ్నల (FAQల) కోసం దయచేసి బ్యాంకు వెబ్ సైట్ లోని FAQ సెక్షన్ ను చూడండి**

(https://www.rbi.org.in/Scripts/FAQView.aspx?Id=119)

**ప్రస్తుత రూ.500 మరియు రూ.1000 బ్యాంకు నోట్ల చట్టబద్ధ చలామణి రద్దుపై తరచుగా అడిగే ప్రశ్నలు (FAQలు)**

**(నవంబర్ 08, 2016న జారీ చేయడం జరిగింది)**

**1. ఈ పథకాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు?**

ఇటీవలి కాలంలో ఎక్కువ విలువ కలిగిన భారతీయ కరెన్సీ నోట్లలో నకిలీ నోట్లు పెరిగిపోయాయి. అసలు నోట్ల భద్రతాంశాలను కాపీ కొట్టలేకపోయినా, సామాన్యుల కంటికి మాత్రం ఈ నకిలీ నోట్లు అసలు నోట్ల మాదిరే కనిపిస్తాయి. ఈ నకిలీ నోట్లను జాతి వ్యతిరేక, అక్రమ కార్యకలాపాల నిమిత్తం వినియోగిస్తున్నారు. ఎక్కువ విలువ కలిగిన నోట్లను ఉగ్రవాదులు, నల్లధనాన్ని కూడబెట్టేవారు దుర్వినియోగం చేస్తున్నారు. భారతదేశం ఒక నగదు ఆధారిత వ్యవస్థ కాబట్టి నకిలీ నోట్ల చలామణి అన్నది ఒక ఉపద్రవంగా పరిణమించింది. దేశంలో పెరుగుతున్న నకిలీ నోట్లను, నల్లధనాన్ని అరికట్టడానికి నోట్ల ఉపసంహారణ పథకాన్నిప్రవేశపెట్టడం జరిగింది.

**2. ఈ పథకం ఏమిటి?**

ఈ పథకం కింద భారత రిజర్వ్ బ్యాంక్ నవంబర్ 08, 2016 వరకు జారీ చేసిన ప్రస్తుత సిరీస్ లోని రూ.500 మరియు రూ.1000 బ్యాంకు నోట్ల (ఇకపై వాటిని స్పెసిఫైడ్ బ్యాంక్ నోట్లు అని పేర్కొనడం జరుగుతుంది) చట్టబద్ధ చలామణి లక్షణం రద్దు చేయబడుతుంది. అందువల్ల ఇకపై

ఈ బ్యాంకు నోట్లను వ్యాపార కార్యకలాపాల నిమిత్తం ఉపయోగించడం కానీ మరియు/లేదా భవిష్యత్ అవసరాల నిమిత్తం వాటిని నిలువ చేయడం కానీ చేయరాదు. ఈ బ్యాంకు నోట్లను భారతీయ రిజర్వ్ బ్యాంక్ యొక్క 19 ఇష్యూ కార్యాలయాల వద్ద లేదా ఏవైనా బ్యాంకుల శాఖల వద్ద లేదా ఏదైనా ప్రధాన పోస్టాఫీసు వద్ద లేదా సబ్ పోస్టాఫీసు వద్ద మార్చుకోవచ్చు.

**3. నేను ఎంత విలువను పొందగలుగుతాను?**

మీరు బ్యాంకు శాఖలు/ RBI కార్యాలయాలలో సమర్పించే నోట్లకు సమానమైన విలువను మీరు పొందుతారు.

**4. నేను దీనిని మొత్తం నగదు రూపంలో పొందవచ్చా?**

మీరు ఎంత సమర్పించినప్పటికీ, ఒక్కొక్క వ్యక్తి రూ.4000 మాత్రమే నగదు రూపంలో పొందుతారు. దానికి పైబడిన నగదు మీ బ్యాంక్ అకౌంట్ లో జమ చేయబడుతుంది.

**5. నేను మొత్తం నోట్లను నగదు రూపంలో సమర్పించినా ఎందుకు నాకు నగదు రూపంలో తిరిగి ఇవ్వరు?**

ఈ పథకం లక్ష్యాలను బట్టి, ఇందులో అలా ఇవ్వడానికి అవకాశం లేదు.

**6. నా అవసరాల నిమిత్తం రూ.4000 నాకు సరిపోదు. నేనేం చేయాలి?**

మీరు మీ ఇతర అవసరాల నిమిత్తం బ్యాంక్ అకౌంట్ లోని బ్యాలన్స్ ను చెక్కులు లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ వాలెట్, IMPS, క్రెడిట్/డెబిట్ కార్డులు మొదలైన ఎలెక్ట్రానిక్ చెల్లింపు పద్ధతుల ద్వారా ఉపయోగించుకోవచ్చు.

**7. నాకు బ్యాంకు అకౌంట్ లేనట్లయితే నేను ఏమి చేయాలి?**

KYCకి అవసరమైన పత్రాలతో మీరు ఏదైనా బ్యాంకు శాఖను సంప్రదించినట్లయితే మీరు ఎప్పుడైనా బ్యాంకులో ఖాతాను తెరిచే అవకాశముంది.

**8. నాకు కేవలం JDY అకౌంట్ మాత్రమే ఉన్నట్లయితే నేను ఏమి చేయాలి?**

JDY అకౌంట్ కలిగిన ఖాతాదారులు నియమ నిబంధనల పరిమితులకు లోబడి ఈ మార్పిడి అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.

**9. ఈ నోట్లను మార్చుకొనేందుకు నేను ఎక్కడికి వెళ్లవచ్చు?**

ఈ మార్పిడి సదుపాయం RBI యొక్క అన్ని ఇష్యూ కార్యాలయాలలో మరియు అన్ని వాణిజ్య బ్యాంకులు/RRBSలు/ పట్టణ సహకార బ్యాంకులు/రాష్ట్ర సహకార బ్యాంకులకు చెందిన శాఖలలో లేదా ఏదైనా ప్రధాన పోస్టాఫీసు లేదా సబ్ పోస్టాఫీసులలో లభ్యమవుతోంది.

**10. నేను కేవలం నా బ్యాంకు శాఖకు మాత్రమే వెళ్లాలా?**

రూ.4000 నగదు మార్పిడి కోసం మీరు తగిన గుర్తింపు ధృవపత్రంతో ఏ బ్యాంకు శాఖకైనా వెళ్ల వచ్చు.

4000కు పైబడితే, దానిని బ్యాంకు అకౌంట్ ద్వారా మాత్రమే చెల్లించడం జరుగుతుంది. ఇందుకోసం మీరు మీకు అకౌంట్ ఉన్న బ్యాంకుకు లేదా ఆ బ్యాంకుకు చెందిన ఏ శాఖకైనా వెళ్ల వచ్చు.

ఒకవేళ మీకు అకౌంటు లేని వేరే బ్యాంకు శాఖకు వెళ్లదల్చినట్లయితే, మీరు ఒక గుర్తింపు ధృవ పత్రం, ఎలెక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ ఫర్ చేయాల్సిన మీ అకౌంటు వివరాలు సమర్పించాలి.

**11. నేను నా బ్యాంకుకు చెందిన ఏ శాఖకైనా వెళ్లవచ్చా?**

అవును, మీరు మీ బ్యాంకుకు చెందిన ఏ శాఖకైనా వెళ్లవచ్చు.

**12. నేను ఇతర బ్యాంకుకు చెందిన ఏ శాఖకైనా వెళ్లవచ్చా?**

అవును, మీరు ఇతర బ్యాంకుకు చెందిన ఏ శాఖకైనా వెళ్లవచ్చు. అక్కడ మీరు నగదు మార్పిడి చేసుకోదల్చినట్లతే మీ గుర్తింపు ధృవపత్రం, ఒకవేళ నగదు మార్పిడి రూ.4000కు పైబడితే గుర్తింపు ధృవపత్రం, ఎలెక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ ఫర్ చేయాల్సిన మీ అకౌంటు వివరాలు సమర్పించాలి.

**13. ఒకవేళ నాకు అకౌంట్ లేకుండా నా బంధువు/ స్నేహితుడికి అకౌంట్ ఉన్నట్లయితే, నేను నా నోట్లను ఆ అకౌంట్ లోనికి బదిలీ చేసుకోవచ్చా?**

ఒక వేళ మీ బంధువు/ స్నేహితుడు అందుకు రాతపూర్వకంగా అనుమతిస్తే మీరు ఆ నోట్లను అతని అకౌంట్ లోనికి బదిలీ చేసుకోవచ్చు. మార్పు చేసుకునే సందర్భంగా మీరు బ్యాంకుకు అకౌంట్ కలిగిన వ్యక్తి ఇచ్చిన అనుమతి పత్రాల సాక్ష్యం మరియు మీ గుర్తింపు ధృవపత్రం సమర్పించాలి.

**14. నేను బ్యాంకుకు వ్యక్తిగతంగా వెళ్లాలా లేక నా ప్రతినిధిని పంపవచ్చా?**

బ్యాంకుకు వ్యక్తిగతంగా వెళ్లడం మేలు. ఒకవేళ మీరు బ్యాంకుకు వెళ్లలేకపోయినట్లయితే, మీరు రాతపూర్వకమైన అనుమతి పత్రాన్ని ఇచ్చి మీ ప్రతినిధిని పంపవచ్చు. నోట్లను మార్చుకునే సమయంలో మీ ప్రతినిధి మీరు ఇచ్చిన రాతపూర్వక అనుమతితో పాటు తన గుర్తింపు ధృవపత్రాలను బ్యాంకు అధికారులకు సమర్పించాలి.

**15. నేను ఏటీఎం నుంచి విత్ డ్రా చేసుకోవచ్చా?**

బ్యాంకులు ఏటీఎంలను రీకాలిబ్రేట్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఏటీఎంలు పని చేయడం ప్రారంభించిన పిమ్మట మీరు నవంబర్ 18, 2016 వరకు ఒక్కో కార్డుపై రోజుకు రూ.2000 వరకు విత్ డ్రా చేసుకోవచ్చు. నవంబర్ 19, 2016 తర్వాత ఈ పరిమితిని ఒక్కో కార్డుపై రోజుకు రూ.4000 కు పెంచడం జరుగుతుంది.

**16. నేను చెక్కును సమర్పించి నగదును విత్ డ్రా చేసుకోవచ్చా?**

మీరు నవంబర్ 24, 2016 వరకు విత్ డ్రాయల్ స్లిప్ లేదా చెక్కుల ద్వారా రోజుకు రూ.10,000, మొత్తంగా వారానికి రూ.20,000 పరిమితితో (ఏటీఎంల నుంచి చేసుకున్న విత్ డ్రాయల్స్ తో కలిపి) నగదును విత్ డ్రా చేసుకోవచ్చు. నవంబర్ 24, 2016 తర్వాత ఈ ప రిమితిని సమీక్షించడం జరుగుతుంది.

**17. నేను స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను ఏటీఎంలు, క్యాష్ డిపాజిట్ మెషీన్లు లేదా క్యాష్ రీసైక్లర్ల ద్వారా డిపాజిట్ చేయవచ్చా?**

మీరు స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను ఏటీఎంలు, క్యాష్ డిపాజిట్ మెషీన్లు/ క్యాష్ రీసైక్లర్ల ద్వారా డిపాజిట్ చేయవచ్చు.

**18. నేను ఎలెక్ట్రానిక్ (NEFT/RTGS /IMPS/ ఇంటర్నెట్ బ్యాంకింగ్/ మొబైల్ బ్యాంకింగ్ మొద.) పద్ధతులను ఉపయోగించుకోవచ్చా?**

మీరు NEFT/RTGS /IMPS/ ఇంటర్నెట్ బ్యాంకింగ్ /మొబైల్ బ్యాంకింగ్ మొదలైన ఎలెక్ట్రానిక్ లేదా నగదేతర **పద్ధతుల** చెల్లింపులను వినియోగించుకోవచ్చు.

**19. నోట్లను మార్చుకోవడానికి నాకు ఎప్పటివరకు సమయం ఉంది?**

ఈ పథకం డిసెంబర్ 30, 2016న ముగుస్తుంది. ఈ స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను వాణిజ్య బ్యాంకులు, స్థానిక గ్రామీణ బ్యాంకులు, పట్టణ సహకార బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులకు చెందిన శాఖల వద్ద మరియు RBIలో డిసెంబర్ 30, 2016 వరకు మార్చుకోవచ్చు.

ఎవరైతే డిసెంబర్ 30, 2016 లోపు ఆ నోట్లను మార్చుకోలేరో, వారు రిజర్వ్ బ్యాంక్ పేర్కొనే ప త్రాలను సమర్పించి RBI నిర్దిష్ట కార్యాలయాల వద్ద ఆ నోట్లను మార్చుకోవచ్చు.

**20. ప్రస్తుతం నేను భారతదేశంలో లేను. నేను ఏమి చేయాలి?**

మీకు భారతదేశంలో స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లు ఉంటే, మీరు వేరొక వ్యక్తికి ఆ నోట్లను మీ అకౌంట్ లో జమ చేసేందుకు రాతపూర్వకంగా అనుమతినివ్వవచ్చు. ఆ విధంగా మీరు అనుమతి ఇచ్చిన వ్యక్తి మీరిచ్చిన రాతపూర్వక అనుమతితో పాటు, తనకు సంబంధించిన గుర్తింపు ధృవీకరణ పత్రం (ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు, పాస్ పోర్టు, NREGA కార్డు, ఏదైనా ప్రభుత్వ విభాగం, ప్రభుత్వ రంగ సంస్థ తన సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డు) తో ఆ నోట్లను మీ అకౌంట్‌లో జమ చేయవచ్చు.

**21. నేను NRIని. నాకు ఓ NRO అకౌంట్ ఉంది. ఈ SBNల మారక విలువ నా అకౌంట్ లో డిపాజిట్ చేయబడుతుందా?**

అవును. మీరు స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను మీ NRO అకౌంట్ లో జమ చేయవచ్చును.

**22. నేను విదేశీ పర్యాటకుడిని. నా వద్ద ఈ నోట్లు ఉన్నాయి. నేను ఏం చేయాలి?**

ఈ నోటిఫికేషన్ వెలువడిన 72 గంటలలో లోపు మీరు విమానాశ్రయాలలోని ఎక్స్ ఛేంజ్ కౌంట ర్లలో ఈ SBN నోట్లను ఉపయోగించి రూ.5000 విలువ కలిగిన విదేశీ కరెన్సీని కొనుగోలు చేయ వచ్చు. అయితే ఈ స్పెసిఫైడ్ బ్యాంకు నోట్ల కొనుగోలుపై మీరు తగిన ఆధారాలు సమర్పించాలి.

**23. నాకు నగదుతో అత్యవసరమైన పనులున్నాయి (ఆసుపత్రిలో చేరడం, ప్రయాణాలు, ప్రాణాన్ని కాపాడే మందుల కొనుగోళ్లు మొద.) అప్పుడు నేనేం చేయాలి?**

మీరు ఈ నోటిఫికేషన్ వెలువడిన 72 గంటలలోగా, మీ స్పెసిఫైడ్ బ్యాంకు నోట్లను ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య ఖర్చుల నిమిత్తం, ప్రభుత్వ బస్ స్టాండులలో రాష్ట్ర ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ సంస్థల బస్సులలో ప్రయాణించేందుకు టికెట్లు కొనుగోలు చేసేందుకు, రైల్వే స్టేషన్లలో రైలు టికెట్లు కొనుగోలు చేసేందుకు, విమానాశ్రయాలలో విమానాల టికెట్ల కొనుగోలుకు ఉపయోగించ వచ్చు.

**24. గుర్తింపు ధృవపత్రం అంటే ఏమిటి?**

ఈ క్రింది వాటిని తగిన గుర్తింపు ధృవపత్రాలుగా పరిగణిస్తారు: ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ కార్డు, పాస్ పోర్టు, NREGA కార్డు, పాన్ కార్డు, ఏదైనా ప్రభుత్వ విభాగం, ప్రభుత్వ రంగ సంస్థ తన సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డు

**25. ఈ పథకానికి సంబంధించిన మరింత సమాచారాన్ని నేను ఎక్కడ పొందగలను?**

దీనిపై మీరు మరింత సమాచారాన్ని మా వెబ్ సైట్ www.rbi.org.in నుండి లేదా భారత ప్ర భుత్వ వెబ్ సైట్ నుండి పొందవచ్చు.

**26. నాకు ఏదైనా సమస్య ఎదురైతే నేను ఎవరిని సంప్రదించాలి?**

మీరు ఈమెయిల్ ద్వారా RBI కంట్రోల్ రూంను సంప్రదించవచ్చు లేదా 022 22602201/022 22602944 టెలిఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

**Annex-5**

## పాత ఎక్కువ విలువ కలిగిన రూ.500, రూ.2000 విలువ కలిగిన నోట్ల మార్పిడి కొరకు విజ్ఞాపన పత్రం

బ్యాంకు శాఖ పేరు : ......................

<table>
<tr><td>మార్చుకోదలచిన వారి పేరు<br>(పెద్ద అక్షరాలలో)</td><td></td></tr>
<tr><td>కౌంటర్ వద్ద చూపాల్సిన గుర్తింపు ధృవపత్రం<br>(వర్తించే దానిని టిక్ చేయండి)</td><td>ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ కార్డు, పాస్ పోర్టు, NREGA కార్డు, పాన్ కార్డు<br><br>ఏదైనా ప్రభుత్వ విభాగం, ప్రభుత్వ రంగ సంస్థ తన సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డు</td></tr>
<tr><td>గుర్తింపు సంఖ్య<br>(సమర్పించిన గుర్తింపు పత్రంలోని సంఖ్య)</td><td></td></tr>
<tr><td>మార్పిడి చేసుకొనేందుకు సమర్పించిన పాత ఎక్కువ విలువ కలిగిన నోట్ల వివరాలు</td><td><table><tr><td>విలువ</td><td>నోట్ల సంఖ్య</td><td>మొత్తం విలువ</td></tr><tr><td>రూ.500</td><td></td><td></td></tr><tr><td>రూ.1000</td><td></td><td></td></tr><tr><td>మొత్తం</td><td></td><td></td></tr></table>మొత్తం విలువ అక్షరాలలో</td></tr>
<tr><td>నోట్లను మార్చుకోదలచిన వారి సంతకం</td><td></td></tr>
<tr><td>స్థలం :<br>తేదీ :</td><td></td></tr>
</table>

# Annex-6

**రూ.500, రూ.1000 విలువ కలిగిన ఉపసంహరించుకున్న నోట్ల మార్పిడిపై**

**కంట్రోలింగ్ ఆఫీస్ కు పంపాల్సిన రోజువారీ నివేదిక ఫార్మాట్**

బ్యాంకు పేరు : ...............................

శాఖ పేరు : ...................................          IFSC కోడ్ : ............................

శాఖలో స్వీకరించిన SBNలు.............. ఈ క్రింది వివరాల ప్రకారం ఉన్నాయి:

| నోట్ల విలువ | నోట్ల సంఖ్య | మొత్తం విలువ |
|---|---|---|
| రూ.500 | | |
| రూ.1000 | | |
| మొత్తం | | |

బ్రాంచ్ ఇన్ చార్జ్ పేరు, హోదా : ............................

బ్రాంచ్ ఇన్ చార్జ్ సంతకం : ...............................

స్థలం .......................... తేదీ ........................

## Annex 6A

**బ్యాంకు శాఖల వద్ద రూ.500, రూ.1000 విలువ కలిగిన ఉపసంహరించుకున్న నోట్ల మార్పిడిపై RBI, సెంట్రల్ ఆఫీస్ కు ఈమెయిల్ ద్వారా పంపాల్సిన రోజువారీ నివేదిక ఫార్మాట్**

బ్యాంకు పేరు: ...............................

----------------------న విత్ డ్రా చేసుకున్న బ్యాంకు నోట్ల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| నోట్ల విలువ | నోట్ల సంఖ్య | మొత్తం విలువ |
|---|---|---|
| రూ.500 | | |
| రూ.1000 | | |
| మొత్తం | | |

రిపోర్టింగ్ అధికారి పేరు, హోదా: ............................

రిపోర్టింగ్ అధికారి సంతకం : ................................

తేదీ ........................

స్థలం ..........................